

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## ముఖ్యమంత్రిని సత్కరించిన జనసేన జిల్లాప్రధాన కార్యదర్శి గునుకుల



**నెల్లూరు,మే2 (ప్రభాతవార్త)-విద్య** నెల్లూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశ కమిటీ సభ్యులు గునుకుల కిషోర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గునుకుల ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలను అందించి సన్మానించారు. అనంతరం ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రశాంత్, సుధీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన దుగ్గిశెట్టి



**నెల్లూరు,మే2 (ప్రభాతవార్త)-విద్య** పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నెల్లూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దుగ్గిశెట్టి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐఓని సత్కరించిన ఓవెల్ యాజమాన్యం



**నెల్లూరు,మే2 ప్రభాతవార్త-విద్య** ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి.వరప్రసాద్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో ఓవెల్ విద్యాసంస్థల జిఎం మహదేవ్, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఓవెల్ జిఎం మహదేవ్ ఆర్ఐఓను శాలువాకప్పి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు బోర్డు నిబంధలన మేరకు జిల్లాలోని అన్నీ జూనియర్ కళాశాలలు పనిచేయ్యాలన్నారు. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించకూడదన్నారు. జిఎం మాట్లాడుతు మృతు స్వాబావి అయిన ఆర్ఐఓను నేడు సత్కరించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధుసూధన్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటాం..!

### వారి బిడ్డలకు ఉచితంగా తమ కళాశాలల్లో చదివిస్తాం: సినీ హీరో మంచు విష్ణు



**కావలి, మే2 ప్రభాతవార్త** ఉగ్రవాదుల చేతుల్లో బలైన మధుసూధన్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని సినీ హీరో మంచు విష్ణు తెలిపారు. కావలి పట్టణ ఆనాలవారివీధిలో నివసిస్తున్న మధుసూధన్ కుటుంబసభ్యులను శుక్రవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. మధుసూధన్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఆయన బిడ్డలకు తమ పాఠశాలల్లో, కళాశాలల్లో ఉచితంగా విద్యనందిస్తామన్నారు. ఏ సహాయం కావాలన్నా అండగా ఉంటామన్నారు. భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని కోరారు. ఉగ్రవాదుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మధుసూధన్ కుమారుడిని అక్కున చేర్చుకున్నారు. ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. భయపడాల్సిన పనిలేదన్నారు. పహల్గామ్‌లో జరిగిన తీరును తెలుసుకుని హీరో మంచు విష్ణు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు బందోబస్తు మధ్య హీరో మంచు విష్ణు మధుసూధన్ నివాసానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసిపి వాణిజ్యవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్యవైశ్య ప్రముఖ నేత అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా, లోక్ అదాలత్ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ రామనుజ జయంతీ వేడుకలు



**పెంచలకోన(రాపూరు),మే2ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శుక్రవారం శ్రీ రామానుజ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 8 గం టలకు స్వామి వారికి పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్ర వ్యాలతో పాటు, పంచామృతాలతో స్నపన తిరుమంజనం (అభిషేకం), నిర్వహించారు. 11 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు విశేష ఆస్థానం, తిరువీది ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పొరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆధ్వ ర్యంలో ఆలయ సీనియర్ సహాయకులు పాలవల్లి లక్ష్మీ నారాయ ణ,ఎఇ వినోధ్, సిబ్బంది పులగల నరసింహులు, వెంకట సుబ్బయ్య, హరీష్, పెంచలస్వామిలు పాల్గోనగా స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వా మి, పెంచలయ్య స్వామి, అర్చక స్వామలు మధు స్వామి, శశి స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోధ్ స్వామి, వర్ధన్ స్వామి, వేదపండితులు నాగరాజు స్వామి,సాయి స్వామి నిర్వహించారు.

## టిడిపి నాయకుడు వేణు,బాలును అభినందించిన సిఎం



**సంగం మే 2 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికిచెందిన టిడిపినాయకులు గువ్వాడి వేణు బాలుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్యకర్తల సమీ క్షా సమావేశంలో అభి నందించారు.ఈ సందర్భంగా వేణు బాలు మా ట్లాడుతు ఆత్మకూరు నియోజకర్గంలోని సంగం మండలంలో సార్వత్రిక ఎన్నికలలో,సభ్యత్వ నమో దు కార్యక్రమంలో చురుకుగా పనిచేసి నియోజకవర్గ స్దాయిలో యూనిట్ ఇన్‌చార్జిగా మొదటి స్దానంలో నిలిచినందుకు అభినందించారని తెలిపారు. పార్టీ అభ్యున్నతికి కోసం శక్తి వంచనలేకుండా కృషి చేస్తా నని వేణు బాలు తెలిపారు. పార్టీకోసం,ప్రజలకోసం నేను చేసి కృషికి నాకు సహకారం అందించిన నా మిత్రులందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతు న్నానని అన్నారు.ఈ సందర్భంగా వేణుబాలును టి డిపి నాయకులు నెల్లూరు పెంచలయ్య, క్లష్టర్ ఇం చార్జి పఠాన్ ఫయాజ్, క్లష్టర్ ఇన్‌చార్జి పతకం మూరి నరసింహరావు, తాళ్లూరు కిషోర్, సయ్యద్ సన్నా వుల్లా, గువ్వాడి చంద్రశేఖర్, తదితరులు వేణు బాలు సత్కరించి అభినందనలు తెలియ జేశారు.



## కండలేరులో 45.206 టీయంసీల నీటిమట్టం



**రాపూరు,మే2(ప్రభాతవార్త)** మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయం నాటికి జలాశయంలో 45.206 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఏఈ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 270 క్యూసెక్కులు,లో లేవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చొప్పున మొత్తం 350 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# సమాజం అనేది నిరంతరం సాగిపోయే నది లాంటిది

**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** సమాజం అనేది నిరంతరం సాగిపోయే నది లాంటిదని భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారత స్వామీజీ పేర్కొన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో శుక్రవారం అధిష్టాన మందిర ప్రారంబోత్సవం అనంతరం సాధు సత్పురుష సమాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసేందుకు సత్యానంద మహర్షుల వారు 12 సంవత్సరాల పాటు అఖండ తపస్సు చేసి తాను రచించిన భగవద్గీతామృత తరంగిణి భారతదేశ వ్యాప్తంగా ప్రచారం చేశారన్నారు. ముఖ్యంగా 1947వ సంవత్సరంలో శ్రీ రమణ మహర్షి ఆదేశానుసారం శ్రీ విశ్వమీమాంస అనే మాస పత్రికను ప్రారంభించి నేటి వరకు ఈ పత్రిక ఆద్యాత్మిక సేవగా నిరంతరాయంగా కొనసాగుతూనే ఉందన్నారు. ఆశ్రమ పీఠాధితపలు శ్రీహరి తీర్థస్వామి ప్రత్యేకంగా చొరవ తీసుకుని స్వామివారి అధిష్టాన మందిరాన్ని అత్యంత ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సమాజం అనేది ఒక దేవాలయం లాంటిదని, నాది అనే భావన ఎప్పుడు బయలుదేరుతుందో అప్పుడే సమాజంలో విచ్చిన్నం ఏర్పడుతుందన్నారు. భక్తి సమాజాన్ని ప్రభావితం చేస్తుందని, వైదికంగానే సమాజాన్ని ప్రభోదిం చేందుకు ఎంతోమంది మహాత్ములు ఉద్భవించాం న్నారు. జగద్గురు ఆది శంకరాచార్యుల జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. లోక కళ్యాణాన్ని కావిస్తూ అనేకమంది పుణ్యాదులు పుట్టిన నేల ఇది అన్నారు. హిందూ ధర్మాన్ని సగౌరవంగా తలెత్తుకుని నిలబడడంలో అనేక మంది స్వామీజీల పాత్ర గొప్పదన్నారు. సమాజంలో వైరుద్యాన్ని చూడాల్సిన పరిస్థితి ఉంది. ప్రతి కులానికి ఒక ఆచారం, ఒక సాంప్రదాయం ఉందన్నారు. ముఖ్యంగా కుల సంఘాలకు కేంద్ర బిందువులు విశ్వవిద్యాలయాలు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కొంతమంది మేథావులు ఈ సమాజాన్ని విచ్చిన్నం చేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. హిందువులు సనాతన ధర్మాన్ని ఐకమత్యతను పాటించి దేవాలయాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రికి చెందిన సాధుశీల మఠాధిపతి జ్ఞానాభాయ్ మాతాజీ, శ్రీ విద్యా సరూపానంద గిరి స్వామి, శ్రీ శంకరానంద గిరి స్వామి, శ్రీ అనంతానంత గిరి మాతాజీ, పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా టీటీడీ వారి సౌజన్యంతో సత్యానంద ఆశ్రమ పండితులు చీమకుర్తి వెంకటేశ్వరరావు, మహా భారత విషయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోరూట్లకు చెందిన సత్యానంద గాయత్రి ఆశ్రమ మెట్టు రామచంద్ర ప్రసాద్, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.






## ఘనంగా సత్యానంద మహర్షి అధిష్టాన మందిరం ప్రారంభం





**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రా మంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో శంకర జయంతి పర్వదినం సందర్భంగా శుక్రవారం భగవాన్ సత్యానంద స్వామివారి అధిష్టాన మందిర ప్రారంభాన్ని రుత్వికుల మంత్రాల మధ్య అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా స్వామి కమలానంద భారతి అధిష్టాన మందిరంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అధిష్టాన మందిరం నిర్మాణాన్ని ఇంత చక్కగా నిర్మించేందుకు శ్రమించిన ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీని పలువురు పీఠాధిపతులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సాంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో ఈ అధిష్టాన మందిర ప్రారంభోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిద్వార్‌కు చెందిన శ్రీ విశేశ్వరాంద గిరీజీ మహరాజ్, వివేకానంద గిరీజీ మహరాజ్, ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణాంద గిరి స్వామీ, శ్రీ కాళహస్తి సుఖబ్రహ్మాస్ర పీఠాధిపతులు విద్యాస్వరూపానంద గిరి స్వామి, రాజమండ్రికి చెందిన సాధుశీల మఠాధిపతి జ్ఞానాభాయ్ మాతాజీ, కోరూట్లకు చెందిన హరిప్రియానంద మాతాజీ, స్వాములు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## నెల్లూరు పర్యటనలో సర్ప్ సీఈవో వాకాటి కరుణ



**నెల్లూరు కలెక్టరేట్, మే 2, ప్రభాత వార్త** సర్ప్ సీఈవో వాకాటి కరుణ ఐఏఎస్ నెల్లూరు జిల్లాలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగినది మే 1 న నెల్లూరు చెరుకోన్న ఆమె ఆత్మకూరులో జరిగిన ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొన్నారు. తదు పరి జిల్లాలో జరుగుతున్న పెన్షన్ పం పిణీ పరిశీలించడమైనది పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఎటువంటి జాప్యా నికి తావు లేకుండా సజావుగా జరిగేట ట్లు చూడాలని సూచించారు. నెల్లూరు రూరల్ మండలంలోని కాకుపల్లి వివో క్లస్టర్లో అడ్వాన్స్ లైవ్లీహుడ్ క్రెడిట్ యాక్షన్ ప్లాన్ ఆన్లైన్ చేసిన విధానాన్ని పరిశీలించారు. తగు సూచనలు తెలియ చేసారు. కాకుపల్లి గ్రామంలోని ఎస్‌హెచ్‌జి మహిళ నిర్వహిస్తున్న ఒక సూపర్ మార్కెట్ను పరిశీలించి ఆ మహిళను అభినందించారు. అనంతరం రెండో తేదీ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని వడ్డిపాలెం గ్రామసంఘం , ఇసుక పాలెం నకు చెందిన 17 ఎస్‌హెచ్‌జి సంఘాలకు చెందిన చేనేత మహిళా మగ్గందారులతో ముఖాముఖి చర్చించి చేనేత క్లస్టర్ వలన కలుగు ఉపయోగాలు వివరించారు. మహిళా చేనేత మగ్గం దారులు నిర్వహిస్తున్న మగ్గాలను పరిశీలించి, వీరికి ఎటువంటి వసతులు కావాలో తెలుసుకొని వారికి కావాల్సిన శిక్షణ ఇవ్వటము సాంకేతిక పరిజ్ఞానం కల్పించడం, వారికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని సీఈఓ సెల్ఫ్ భరోసా ఇవ్వడం జరిగినది. చేనేత మహిళా మగ్గం దార్లు తయారు చేసే చీరలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించవలసినదిగా ఏడి హ్యాండ్లూమ్ వారిని ఆదేశించారు. చేనేత మగ్గందార్లు తయారు చేసే చీరలకు మార్కెటింగ్ చేయుటకు ఆన్లైన్ వెసులుబాటు ఉన్న ఓఎన్‌డిఎస్ ఫ్లిప్కార్ట్, అమెజాన్ ఇతర ఆన్లైన్ బిజినెస్ గురించి తక్కువ టైంలో ఎక్కువ ఆదాయం పొందుటకు మెలకువలు తెలియచేసి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది.చేనేత మగ్గం దారులకు కావలసిన ఆర్థిక సహాయం అందించటం కొరకు డిఆర్డిఏ శాఖ ద్వారా సిఐఎఫ్ బ్యాంక్ లింకేజ్ శ్రీనిధి, ఇతర అర్హత ఉన్న నిధులనుండి రుణాన్ని అందిస్తాము అని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాలలో వి నాగరాజ కుమారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ, ప్రసాద్ ఎడి హ్యాండ్లూమ్స్, మురళి డైరెక్టర్ హ్యాండ్లూమ్స్ డీపీఎం బ్యాంకింగ్, డిపిఎం లైవ్లీహుడ్స్, శ్రీనిధి అజీమ్, ఏరియా కోఆర్డినేటర్, ఏపీఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజా పిర్యాదులు పరిష్కార వేదిక

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్

### నెంబర్ 1100కు ఫోన్ చేసి కనుక్కోవచు : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మే 2 ప్రభాతవార్త** నెల్లూరు తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టమ్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజనల్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏదశలో వుందో సమాచారం తెలుసు కోవటం కోసం కాల్ సెంటర్ నెంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేడు కోనలో బ్రహ్మోత్సవాల సమీక్షకు మంత్రి ఆనం



**పెంచలకోన(రాపూరు),మే 2 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ఈ నెల 8వ తేది నుండి 14వ తేది వరకు నిర్వ హించనున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మో త్సవాల ఏర్పాట్లపై సమీక్షించేందుకు శుక్రవారం రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హాజరు కానున్నారు. వెం కటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రా మకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సమీక్షలో గత నెలలో ఆర్డీఓ ఆధ్వర్యంలో శాఖల వారిగా తీసుకు న్న నిర్ణాయాలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ ఏడాది బ్రహ్మో త్సవాలు అ త్యంత వైభవంగా నిర్వహించాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిలు భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా స్వామి వారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు త్వరితగతిన స్వామి వారి దర్శనం అయ్యేలా నిర్ణయాలతో పాటు, భక్తులకు తాగునీరు, భోజన సౌకర్యం కల్పన వంటి వసతులపై నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ సమీక్షకు ఆలయ డిప్యూటీ కమీషనర్ పొరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇతర సేవా కమిటీ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గోనున్నారు. ఉదయం 11 గంటలకు పర్యటక శాఖ మండపంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు.

## అర్జీల పరిష్కార బాధ్యతను సూపరింటెండెంటులదే

### - కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 2 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా అందుతున్న సమస్యల పరిష్కార బాధ్యతలను సంబంధిత విభాగాల సూపరింటెండెంట్లు పూర్తిస్థాయిలో చేపట్టి, సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల సూపరింటెండెంట్ లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలో వివిధ పౌర సేవలకు గాను నిర్దేశించిన సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ ను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేలా ఉన్నత స్థాయి విభాగం అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. డిస్పాచ్ విభాగం ద్వారా వివిధ సేవలకు గాను అందుకున్న దరఖాస్తులను సంబంధిత విభాగాలకు నిర్దేశించిన సమయానికి బదిలీచేయాలని, ప్రతీ విభాగంలోనూ సర్వీస్ లెవెల్ అగ్రిమెంటును తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు కాలాతీతం కాకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు లీగల్ సెల్ విభాగం వారు కృషి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఏ.పీ.ఎఫ్.ఆర్.ఎస్ యాప్ ద్వారా ముఖ ఆధారిత హాజరును తప్పనిసరిగా నమోదు చేయించాలని, ముఖ ఆధారిత హాజరు ఆధారంగానే సిబ్బంది జీతాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్ని విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లా, అన్ని విభాగాల సూపరింటెండెంట్ లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పంట కాలవలపై ఆక్రమణలను గుర్తించి తొలగించండి

### -కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 2 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పంట కాలవలను ఆక్రమిస్తూ చేపట్టిన ఆక్రమణలను గుర్తించి పూర్తిగా తొలగించాలని, నీటి పారుదల సాఫీగా జరిగేలా పర్యవేక్షిం చాలని కమిషనర్ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం స్థానిక 30వ డివిజన్ పోలీస్ కాలనీ తెలుగు గంగ కాలనీ రెవెన్యూ కాలనీ చంద్రబాబు నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నీటి పారుదలకు అడ్డంకిగా మారిన కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ప్రధాన డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి వేకంట్ ల్యాండ్ టాక్స్ వసూలు చేయాలని ఆదేశించారు. నూతన నిర్మాణాలకు సంబంధించి ఇంటి పన్నుల వివరాలను, అసెస్మెంట్ నెంబర్లను తనిఖీ చేసి, కమిషనర్ స్వయంగా భవనాలకు కొలతలు వేసి పరిశీలించారు. స్థానిక డైకాస్ రోడ్డు కూడలిలోని అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్ పరిసర ప్రాంతాలలో రోడ్డును ఆక్రమిస్తూ చేపట్టిన నిర్మాణాలన్నింటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నామని, ప్రతి ఒక్కరు తమ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, గేటు ఏర్పాటు, తగిన రక్షణ చర్యలను తీసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు దోహదపడాలని కమిషనర్ సూచించారు. అనంతరం స్థానిక 31వ డివిజన్ అక్కచెరువుపాడు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన లేఅవుట్ స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు. లేఅవుట్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ఇతర పత్రాలను తనిఖీచేశారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ పద్మజ, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై చైతన్యం



**దగదర్తి, మే 2, ప్రభాతవార్త :** స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఉప్పల పాడు గ్రామంలో విద్యార్థులతో కలిసి ఓ శక్తివం తమైన అవగాహన ర్యాలీ నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. విద్యార్థులు నినాదాలు ఇవ్వడం, ప్లకార్డులు చూపించడం ద్వారా నేచురల్ ఫార్మింగ్ ప్రాముఖ్యతను గ్రామస్తు లకు తెలియజేశారు. ర్యాలీ అనంతరం ఉప్పల పాడు గ్రామంలో గ్రామ సభ నిర్వహిం చబడింది. ఈ సమావేశం ఎంఎంటీఎల్ అయిన హరి చందన ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో ఎస్‌హెచ్‌జీ సంగాల సభ్యులు, గవర్నమెంట్ టీచర్లు, రైతులు పాఠశాల విద్యార్థులు, ఎంటీ ఏడుకొండలు పాల్గొన్నారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయం పై విస్తృతంగా చర్చించబడింది. రసాయనాధారిత వ్యవసాయ పద్ధతుల నుండి సహజ సాగు వైపు మారాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ప్రీ – మాన్సూన్ డ్రై సీజన్ ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు. దీని ద్వారా తేమ సంరక్షణ, కలుపు నివారణ, భూమి ముందస్తు సిద్ధీకరణ వంటి ప్రయోజనాలు రైతులకు లభిస్తాయని తెలిపారు. ఇవి ఖరీఫన పంటల దిగుబడిని మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. అలాగే నేచురల్ ఫార్మింగ్ వల్ల తక్కువ ఖర్చు, భూమి ఆరోగ్యం మెరుగుపరచడం, నీటి నిలుపుదల పెరగడం, కాలానుగుణం మార్పులకు ఎదుర్కొనే శక్తి పెరగడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. రైతులలో ఆసక్తి పెరిగింది. కొంత మంది రైతులు ఈ సీజన్ నుండి ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల చురుకైన పాత్రతో పాటు అధికారుల సహకారంతో గ్రామంలో వ్యవసాయ దిశలో చైతన్యం తీసుకురావడంలో కీలకమైన అడుగుగా నిలిచింది.

## పంట పొలాల మధ్యలో రొయ్యల గుంటలు నిషేధం- ఫిషరీస్ ఏడీ



**తోటపల్లిగూడూరు, మే 2, ప్రభాతవార్త :** పచ్చని పంట పొలాల మధ్యలో రొయ్యల గుంటలు వేసిన రైతులు వెంటనే వాటిని తొలగించాలని రైతులను ఫిషరీస్ ఏడీ భాష రైతులను హెచ్చరించారు. శుక్రవారం తోటపల్లి గూడూరు మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో ఎం.విజయ్ కుమార్ అనే రైతు వరి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామంలో ఎన్.నీరజ అదే ప్రాంతంలో రొయ్యల చేపల గుంటలు సాగు చేస్తున్నారు. విజయ్ కుమార్ వరి పొలం సమీపంలో రెండు మూడు మీటర్ల దూరంలో నీరజ చేపలు, రొయ్యలు సాగు చేస్తుండటంతో తమ పొలం పండడం లేదని ఈ రొయ్యలు గుంటలు వల్ల వరి ధాన్యం పండక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ రైతు తమ దృష్టికి తెచ్చారని ఫిషరీస్ ఏడీ చాంద్ భాషా తెలియజేశారు. ఆయన వద్దకు వచ్చిన కంప్లైంట్ పరిశీలించి శుక్రవారం పాపిరెడ్డిపాలెంలోని పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాస్తవానికి అగ్రికల్చర్ ల్యాండ్ సమీపంలో సుమారు ఒకటిన్నర రెండు కిలోమీటర్ల దూరంలో చేపల గుంటలో రేణిగుంటలో వేసుకోవాలని పాపిరెడ్డిపాలెంలో పంట పొలాలకు ఆనుకుని రెండు మూడు మీటర్ల దూరంలోనే రొయ్యల గుంటలు, చేపల గుంటలో సాగు చేస్తున్నారని దీని వల్ల పంట పొలాలు దెబ్బతిని పంటలు పండే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. అలాగే పాపిరెడ్డిపాలెంలో ఈ పొలాల విషయమై మాపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని వారి సూచనల మేరకు ఎలా చేయాలో పరిశీలిస్తామని ఆయన తెలిపారు. అయితే ఇళ్ల మధ్యలో పొలాలకు సమీపంలో చేపలు, రొయ్యలు గుంటలు వేయడం నిషేధం అలా ఎవరైనా తోటపల్లిగూడూరు మండలంలో వేసి ఉంటే స్వచ్ఛందంగా రొయ్యలు, చేపల గుంటలో రైతులే తొలగించుకోవాలని ఆయన రొయ్యల సాగు రైతులకు సూచనలు చేశారు. ఇలా రొయ్యల సాగు గుంటలు వల్ల వరి పండించే రైతులకు ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని ఫిషరీస్ అధికారి ఏడీ చాంద్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఫిషరీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులను నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు షేక్ రహీంను వారి నివాసంలో పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 4వ వార్డులో నాయకులు చెర్లో రమణారెడ్డిని పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకన్నారు. మున్సిపల్‌పరిధిలోని 22వ వార్డు బిసి కాలనీలో వైసిపినాయకులు కోటకొండ తిరుపాలును మాజీ ఎమ్మెల్యే మేకపాటి పరామర్శించారు. వారి నివాసానికి వెళ్ళిన ఆయన తిరుపాలు ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బేడబుడగ జంగంలను ఎస్సీలలో చేర్చడం హర్షనీయం
## రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు



**కావలి, మే02 ప్రభాతవార్త :** బేడబుడగ జంగం కులస్తులను ఎస్సీలలో చేర్చడం ఎంతైనా హర్షనీయమని రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు తెలిపారు. కావలి పట్టణంలోని తుఫాన్‌నగర్‌లో బేడబుడగ జంగాల కాలనీలో నెల్లూరుజిల్లా బేడబుడగ జంగం హక్కుల పోరాటసమితి నెల్లూరుజిల్లా ఉపాధ్యక్షులు శివలింగం ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీలలో చేర్చాలంటూ ఆంధ్రప్రదేశ్ బేడబుడగజంగం హక్కుల పోరాటసమితి చేసిన పోరాటాల ఫలితమే రాష్ట్రప్రభుత్వం స్పందించి తీర్మానంచేసి కేంద్రానికి పంపడం ఎంతైనా హర్షనీయమన్నారు. గతంలో బుడగజంగంవారు 2008 వరకు ఎస్సీసర్టిఫికెట్ పొందారన్నారు. అయితే, 59 కులాల సీరియల్ నెంబర్‌లో ఉన్న బుడగజంగం వారిని 2008లో సస్పెండ్‌లో పెట్టారని గుర్తుచేశారు. అనంతరం 17 సంవత్సరాలపాటు అనేక ఉద్యమాలు చేశారన్నారు. 2510 కిలోమీటర్లు పాదయాత్ర, 3641 కిలోమీటర్లు సైకిల్‌యాత్ర, ఆమరణ నిరాహారదీక్ష, బహిరంగ సభలు నిర్వహించామని తెలిపారు. తమ పోరాటాల ఫలితంగానే నేడు నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎస్సీలలో చేరుస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. వర్గీకరణ జరిగిన అంశంలోకూడా ఎస్సీ కమిటీలో ఉన్న రెల్లీ కమ్యూనిటీతో ఏ గ్రూప్‌లో చేర్చాలనే అంశంపై స్పష్టతకూడా వచ్చిందన్నారు. ఈ విజయం తమ ఐక్యపోరాట ఫలితమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జాతికీర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర జాయింట్ సెక్రటరి కప్పెర వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు శివలింగం ఏడుకొండలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు భవానమ్మ, జాతికీర్తి ప్రసాద్, అయ్యన్న, యువత అధ్యక్షులు శివలింగం లక్ష్మణ్, చిన్నఅధ్యక్షులు బైరాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంకాలమ్మతల్లి విగ్రహప్రతిష్ఠోత్సవాలు



**వరికుంటపాడు,మే2,ప్రభాతవార్తః** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీ అంకాలమ్మతల్లి జీర్ణోద్ధరణ సహిత నూతన విగ్రహ ప్రతిష్టా మహాకుంభాభిషేక వేడుకలు గత మూడు రోజులుగ అత్యంత వైభవంగ జరుగుతున్నాయి. ఇందులో బాగంగ శుక్రవారం అమ్మవారి విగ్రహానికి జలాది వాసం,క్షీరాదివాసంతోపాటు పంచామృ తాభిషే కాలు నిర్వహించారు.అమ్మవారి ప్రాణప్రతిష్టకు సంబం దించి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహిం చారు. ఈసందర్భంగ గ్రామానికి చెంది దేశ,విదేశాలలో స్థిరపడినవారుసైతం తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది.ఈఉత్సవాలలో భాగంగశనివారం కుంకుమపూజ, యంత్రవిగ్రహస్థాపన ,బలిపీట స్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.ఈఉత్సవాలకు రాష్ట్రదేవాదాయశాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి,ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్‌లు శనివారం హాజరుకానున్నారు.ఆలయాన్ని విద్యుత్‌దీప కాంతులతో మిరిమెట్లుగొలిపేల తీర్చిదిద్దారు.

## అమరావతి సభకు తరలివెళ్ళిన విఓఎలు



**వరికుంటపాడు,మే2,ప్రభాతవార్తః**అమరావతి పునర్‌నిర్మాణ సభకు ఎంపిడిఓ గొట్టిపాటి వేణుగోపాలరావు,ఉప ఎంపిడిఓ నాగూర్‌వలి ఆద్వర్యంలో వెలుగు సిబ్బంది శుక్రవారం తరలివెళ్ళారు.ప్రత్యేక బస్సులో వెలుగు విఓఎలు,సిసిలు ప్రధానమంత్రి నరేంద్రమోది,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో జరుగుతున్న ప్రజారాజదాని అమరావతి పునఃప్రారంబోత్సవాలకు

## కిషోర్ వికాసం కార్యక్రమం



**బిట్రగుంట మే 2 ప్రభాతవార్త:** బోగోలు మండలం లో కిషోర్ వికాసం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కడనూతలలో వేసవి క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమాలు ఈ నెల రెండు నుండి జూన్ పదవతేది వరకు జరుగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమం లో సూపర్ వైజర్లు కోటేశ్వరి, సుప్రజ ,ఎంఎస్ కె జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మార్గం సమీపంలో రైలు మార్గాల లక్ష్యంగా దోపిడీలు

**బిట్రగుంట మే 2(ప్రభాతవార్త):** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో రైళ్లలో వరుస దోపిడీలు రోడ్డు మార్గంలో దగ్గరగా ఉన్న రైల్వే స్టేషన్ లులో నిలిచే రైళ్లనే దోపిడి ముఠా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అల్లూరు రోడ్డులో సిగ్నల్ టాపరింగ్ చేసి ఎక్స్‌ప్రెస్ రైళ్ల ల్లో దోపిడీలు చేసిన ముఠా సంఘటన మరువకముందే గురువారం వేకువజామున శ్రీ వెంకటేశ్వర పాలెం రైల్వే స్టేషన్ సమీపంలో నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ లో చోరీలకు పాల్పడ్డారు. అయితే బాధితులు నెల్లూరు జి ఆర్ పి పోలీసులకు ఫిర్యాదు అందించడంతో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చోరీలు జరిగినప్పుడు హడావుడి చేసే జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ సిబ్బంది ఆ తదుపరి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న లూప్ లైన్ రైల్వేస్టేషన్లో వివిధ ఎక్స్‌ప్రెస్ రైలుకు వెళ్లేందుకు కొన్ని రైళ్ళను క్రాసింగ్ పాయింట్ల వద్ద నిలుపుదల చేసి ఆ తదుపరి ఆ రైలు వెళ్లిన తర్వాత వీటిని పంపించడం జరుగుతుంది అయితే నేరస్తుల ముఠా ఇదే అదునుగా చేసుకుని లూప్లైన్ లలో ఆగే ఎక్స్‌ప్రెస్ ట్రైన్ లను లక్ష్యంగా చేసుకొని ప్రయాణికులు నగలను దోపిడీ చేస్తున్నారు. ఈ దోపిడీల నివారణకు భద్రత సిబ్బంది రాత్రుల సమయంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా లూప్ లైన్లో స్టేషన్లో భద్రతను పెంచి ప్రయాణికుల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దిశగా జి ఆర్ పి, ఆర్పిఎఫ్, లోకల్ పోలీసుల సమన్వయంతో కృషి చేస్తే తప్ప వీటికి అడ్డుకట్ట వేయడం సాధ్యం కాదు. ఈ దశగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కిషోర్ వికాసం- వేసవి శిక్షణపై అవగాహన



**చేజర్ల మే 2 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని పెరమళ్ళపాడు పాడేరు గ్రామ సచివాలయాలలో శుక్రవారం కిషోర్ వికాస్- వేసవి శిక్షణ శిబిరాలపై సిహెచ్ఒ చంద్రయ్య అవగాహన కల్పించారు. ఆడపిల్లల పట్ల లింగ వివక్ష ఉండకూడదని అన్నారు.అలాగే బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.బాలల హక్కుల రక్షణపై అవగాహన కల్పించారు.పోక్సో చట్టంపై అవగాహన కల్పిం చారు. కౌమార బాలబాలికలపై సాధికారత గురించి కొన్ని అంశాలపై కిషోర వికాసం వేసవి శిక్షణా శిబిరాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు,ఆశావర్కర్లు,ఎఎన్ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ట్యాంకు బండ్లో పడిన గేదెను రక్షించిన ప్రజలు

**ఉదయగిరి,మే2,ప్రభాతవార్త :** పట్టణంలోని ట్యాంక్ బండ్(ఆనకట్ట)లో ప్రమాదవశాత్తు గేదె పడిపోయింది. ట్యాంక్ బండ్‌లో దట్టంగా ఏపుగా ఉన్న గుర్రపు డెక్కలకు గేదె చిక్కుకుంది. దీంతో బయటకు వచ్చేందుకు ఆస్కారం లేకపోవగంతో ఆర్తనాదాలు చేస్తున్న గేదెను స్థానికులు గుర్తించి రక్షించే ప్రయత్నం చేశారు. సుమారు గంట పాటు ఒకరినొకరు మానవత్వం చాటుకుని శ్రమించి ఎట్టకులకే గేదెను రక్షించారు. మూగజీవాన్ని కాపాడినందుకు పలువులు అభినందనలు తెలిపారు.

## కిశోరి వికాసం బాలికలకు అవగాహన



**ఉలవపాడు, మే 2, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని ఉలవపాడు ప్రాజెక్టులోని ఉలవపాడు, కరేడు సెక్టారులో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కిశోరి బాలి కలకు బాల్య వివాహాల నష్టాల గురించి లింగ వివక్షత పట్ల అవగాహన చట్టాలను గురించి హెల్ప్ లైన్ నెంబర్ల గురించి తెలియజేశారు. ఈ దశలో వ్యక్తిగత శుభ్రత, పోషణ అవసరాల గురించి తెలియజేయడం జరిగింది. కౌమర బాల బాలికల నాయకత్వం, హక్కుల రక్షణ, ఫోక్సో చట్టం, సాధికారిత వంటి పలు అంశాలపై కిశోరి బాల బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ అంజమ్మ, లక్ష్మీ ప్రియ, సచివాలయం సిబ్బంది పద్మ, స్వాతి, సావిత్రి, కరేడు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.నాగలక్ష్మీ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా పొలాన్ని కాపాడండి వెంకటరత్నమ్మ

**విడవలూరు, మే 2, ప్రభాతవార్త :** మండలంలోని దండిగుంట గ్రామంలో వెంకట రత్నమ్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా పొలాన్ని దండిగుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నాడని ఆమె తెలిపారు.

## పేరారెడ్డిపల్లిలో కిశోరవికాసం-శిక్షణ



**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లిలో శుక్రవారం కిశోరవికాసం-వేసవి శిక్షణా కార్యక్రమాన్ని సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.కె.నారాయణమ్మ పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్త ఎం.వేణుకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కిశోంవికాసం-వేసవిశిక్షణా కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ నారాయణమ్మ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాలను మే 2నుండి జూన్10వ తేదీ వరకు నిర్వహిస్తారని ఈకార్యక్రమాల్లో కిశోరబాలికలు ఎదుర్కొనే సమస్యలు-వాటిని నివారించే పద్ధతుల గురించి అవగాహన కల్పిస్తారన్నారు. కావున అంగన్‌వాడీ కార్యకర్తలు కిశోరబాలికలకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీ నారాయణమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరి, ఎన్ఎంఎ రాజేశ్వరి,ఎంఎస్‌కెలు,ఆశవర్కర్లు, సచివాలయ సిబ్బంది, విఓఎలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

## అశ్వనీపురంలో కిశోరవికాస-వేసవి శిక్షణాకార్యక్రమం



**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త:** మండలంలోని అశ్వనీపురంలో శుక్రవారం కిశోరవికాసం-వేసవి శిక్షణా కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్త ఎస్.కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి సూపర్‌వైజర్ ఎస్.నాగేశ్వరి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరబాలికలకు ఎదురయ్యే సమస్యల గురించి వాటి ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ వేసవి శిక్షణా కార్యక్రమాలో అవగాహన కల్పిస్తారన్నారు. ఈసందర్భంగా కిశోరవికాసం పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం కిశోరబాలికల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈశిక్షణా కార్యక్రమాలు మే 2నుండి జూన్10వ తేదీ వరకు నిర్వహిస్తామని, కిశోరబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీనరసమ్మ, కామేశ్వరి, అంకమ్మ, విజయలక్ష్మి,వెంకటసుబ్బమ్మ, అమృత, ఆశ వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## మద్దతు ధర ప్రకటించి పొగాకు రైతన్నను ఆదుకోవాలి
## - వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా



**కందుకూరు, మే 2, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలోని పొగాకు సాగు చేసిన రైతులు పక్షాన ఎంత వరకైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. రైతు పండించిన పొగాకు పంటకు సరైన మద్దతు ధర కల్పించాలని కోరుతూ పొగాకు బోర్డు 27లోని వేలం కేంద్రం 2లో వేలం తీరును పరిశీలించారు. గత సీజన్లో అత్యధిక రేటు పలికిన పొగాకు పంట కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల వలన కనీస మద్దతు ధర కూడా నేడు పలకటం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రైతులు అంటే చులకన భావం ఉందని అన్నారు. రైతుకు పెట్టుబడి సాయం చేయకపోగా కనీస గిట్టుబాటు ధరను కూడా కల్పించలేని స్థితిలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంది. నెల్లూరు జిల్లా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యధికంగా సాగు చేసిన పొగాకు రైతులను నిట్టనిలువునా ముంచేసే విధంగా కూటమి ప్రభుత్వ విధానాలు, చర్చలు ఉన్నాయి. అధిక పెట్టుబడులు, భారమైన కౌలు రేట్లు, బ్యారని బాడుగలు రైతు నడ్డి విరుస్తున్నందున రైతులకు మద్దతుగా ప్రభుత్వం ఆదుకునే చర్యలు ఏ మాత్రం చేపట్టడం లేదు. ఈ సీజన్లో పొగాకు పంట పరిమితిని పెంచుతూ బోర్డు నిర్ణయం తీసుకుంది తప్ప సరైన వేలం ధరను రైతుకు కల్పించలేకపోతుందని విమర్శించారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి రైతు సంక్షేమ విధానాల వలన ఇదే సీజన్లో అత్యధిక రేటు పలికింది. రైతులకు మంచి లాభాలు వచ్చాయి. ప్రస్తుతం పొగాకు మార్కెట్లో పలుకుతున్న ధరల వల్ల ఈ ఏడాది బ్యారన్‌కు రెండు నుంచి మూడు లక్షల వరకు నష్టం వచ్చే అవకాశం ఉందని రోజు రోజుకు రేట్లు పతనమవుతున్నందున తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకుని పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థలతో పాటు ప్రభుత్వ సహకార సంస్థ కూడా వేలంపాటులో పాల్గొని రైతులకు మేలు చేసే విధంగా ధరలు స్థిరీకరించాలని వేలం అధికారికి వినతిపత్రం ఇచ్చి కోరారు. మార్కెట్లో ధరలు వచ్చే వరకు సరుకును కోల్డ్ స్టోరేజీలలో భద్ర పరుచుకునేందుకు అనుగుణంగా రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే కోల్డ్ స్టోరేజీలను ఈ ప్రాంతంలో నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని పొగాకు రైతుల పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించాలి, లేకపోతే అనేక మంది రైతుల బ్రతుకులు ఆర్థికంగా చితికిపోయి రోడ్డు పాలు అవుతాయని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. వేలం పాట ప్రారంభైనప్పటి నుంచి మార్కెట్ ఒక రేటుపై నడుస్తుందని బయర్లు ఏ మాత్రం ధరలు పెంచడం లేదని సిండికేట్‌గా ఏర్పడి రైతులను దెబ్బతీస్తున్నారని అనేక మంది రైతులు నా వద్ద ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని, లేనిచో రైతుకు మద్దతుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాటం చేస్తుంది. జిల్లాలో పొగాకు రైతులతో పాటు మిర్చి, కంది రైతులకు కూడా మద్దతు ధర రాక విలవిల్లాడిపోతున్నారని బాధిత రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ నిలబడుతుంది. మద్దతు ధర సాధించే వరకు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి, రైతు విభాగం మండల అధ్యక్షులు గోగినేని రామాంజనేయులు, జిల్లా జనరల్ సెక్రటరీ తోకల కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా సెక్రటరీ చీమల వెంకట రాజా, బూత్ కమిటీ రాష్ట్ర నాయకులు గణేశం, గంగిరెడ్డి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వివిధ మండలాల అధ్యక్షులు ఈదర రమేష్, అనుమాల లక్ష్మీ నరసింహం, నోటి వెంకటేశ్వరరెడ్డి, నన్నం పోతురాజు, ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల కొల్లు బ్రహ్మానందం, కల్చర్ వింగ్ జిల్లా అధ్యక్షులు కంపరాజు సాంబశివరాజు, ఐటీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమరనాథ్‌రెడ్డి, గోపాలపురం సర్పంచ్ కొత్త రాఘవరెడ్డి, వంకాయపాటి వెంకటేశ్వర్లు, చీమల శ్రీను, గొర్రెపాటి చెంచు రామయ్య, ఇరపని అంజయ్య, పునాటి ప్రసాద్, సంఘు ప్రసాద్, ఈర్ల వెంకటేశ్వర్లు, కాపులూరి సుబ్బరామయ్య, తాటిపర్తి రమేష్, కాపులూరి మధుసూదన్, షేక్ అబ్దుల్ కలాం, మద్దసాని నవీన్, షేక్ దస్తగిరి, కత్తి బ్రహ్మయ్య, చేజర్ల వెంకటరామిరెడ్డి, కొత్త నర్సారెడ్డి, పాటి రమేష్, చుంచు వెంకటరావు, మదన్‌మోహన్, వల్లూరి కోటేశ్వరరావు, పల్నాటి చెన్నయ్య, తలపనేని గోపి, షేక్ రహీం, సింగరాజు పవన్ కుమార్, జంగిలి ఇశ్రాయేలు, ఎల్లావుల మురళి, ఆలూరి సుందరరావు, షేక్ మస్తాన్, జిల్లెలమూడి కోటేశ్వరరావు, సుభాని, బికారి, శివకృష్ణ, ఆదిలక్ష్మి, ధరణి, అనురాధ,ఆదామ్‌బీబీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన వీరమహిళచే డోక్కా సీతమ్మ చలివేంద్రం ప్రారంభం



**రాపూరు,మే2ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో శుక్రవారం జనసేన వీరమహిళ కొండాపురం కస్తూరీ ఆధ్వర్యంలోడొక్కా సీతమ్మ చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన వెంకటగిరి నియోజకవర్గం నాయకుడు ,పెంచలకోన దేవస్థానం సేవా కమిటీ సభ్యుడు తోట క్రిష్ణయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా క్రిష్ణయ్య మాట్లాడుతూ వెసవి కాలంలో ప్రభుత్వ కార్యలయాలకు పనులు మీద వచ్చే ప్రజల దాహార్తినీ తీర్చే నిమిత్తం వీర మహిళ కస్తూరీ రెవెన్యూ కార్యలయం బయట ఈ డోక్కా సీతమ్మ చలివేంద్రాన్ని ప్రారంభించం అభినందనీయమన్నారు. కస్తూరీ రాపూరులో పలు ప్రజలక ఉపయోగ పడే కార్యక్రమాలు చేయడం ద్వారా జనసేన పార్టీని ప్రజలలోకీ తీసుకువెల్తున్నట్లు చెప్పారు. తోలి రోజు చలి వేంద్రం ప్రారంభం సందర్భంగా ప్రజలకు మజ్జిగను సరఫరా చేశారు. వెసవి కాలం ముగిసే వరకు ఈ చలివేంద్రాన్ని కోనసాగిస్తామని కస్తూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యురాలు ఆరీఫా, పలువురు జనసేన నాయకులు పాల్గోన్నారు.

## నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంబోత్సవానికి తరలి రండి



**సీతారామపురం మే 2 ప్రభాతవార్త :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆద్వర్యంలో వింజమూరు మండలకేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం వస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమారి యాదవ్ వస్తున్న సందర్బంగా మండలంలోని టిడిపి,జనసేన,బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు అందరు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు కోరారు.

## క్రికెట్ విజేతలకు ప్రైజ్ మనీ బహుకరణ



**సీతారామపురం మే 2 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామ నందు శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో సీతారామపురానికి చెందిన కెప్టెన్ పాలగిరి సురేష్ ఆద్వర్యంలోనిజట్టు విజేతగా నిలిచి ట్రోపిని అందుకున్నారు. టోర్నమెంట్ విజేతలు ప్రెజ్ మని 20 వేల రూపాయాలు అందుకున్నారు.రన్నర్స్‌గా పబ్బులేటిపల్లి జట్టు గెలిచింది.మొదట బ్యాటింగ్‌కి దిగిన పబ్బులేటిపల్లి జట్టు నిర్ణత పది ఓవర్లలలో వంద పరుగులు చేయగా సీతారామపురం కి చెందిన కింగ్స్ లెవన్ జట్టు 101 పరుగల లక్ష్యాన్ని సునాయాశంగా చేదించి విజేతలుగా నిలిచారు.జట్టు సభ్యులను పలురు అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సతీమణికి ఇన్విటేషన్
## అందచేసిన ఆలయకమిటి బాధ్యులు



**కావలి, మే 2 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో వేంచేసిఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పునఃప్రతిష్ఠా కుంబాభిషేక మహోత్సవాలలో పాల్గొనాలని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మికి ఆలయ కమిటి బాధ్యులు కలిసి ఆహ్వానపత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి శాశ్విత గౌరవాధ్యక్షులు, కందుకూరి గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ కందుకూరి వెంకటసత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలేటి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ ట్రెజరర్ నల్లూరు రోశయ్య, ఆలయ కమిటి బాధ్యులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, బచ్చు వీరాస్వామి, సివిసి సత్యం, కనమర్లపూడి వెంకటనారాయణ, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం ఈ ప్రాంత వాసులకు ఒక వరం



**వింజమూరు, మే 2, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గం మెట్టప్రాంతం, వెనుకబడిన ప్రాంతం ఇలాంటి ఈ ప్రాంత వాసులకు డయాలసిస్ కేంద్రం ఒక వరంగా పరిణమిస్తుంది. నియోజకవర్గంలో 8 మండలాలు ఉం డగా ఈ మండలాలలో అధిక శాతం మంది డయాలసిస్ సమస్యతో సతమతమవుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ఉన్నందువలన గతంలో స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ వైద్యశాలను సంద ర్శించిన కలెక్టర్ డయాలసిస్ కేంద్ర అవసరాన్ని గుర్తించి ఆయన డయాలసిస్ ఈ కేంద్రాన్ని మంజూరు చేయాలని విధంగా ప్రభుత్వానికి నివేదించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ ప్రాంత డయాలసిస్ బాధను అర్థం చేసుకుని అసెంబ్లీలో డయాలసిస్ ఆవశ్యకత సభ దృష్టికి తీసుకువచ్చి డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేశారు. దాంతో వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ కేంద్రం మంజూరు అయింది. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వ ర్యంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా శనివారం ప్రారంభం జరుగనుంది. దీంతో ఈ ప్రాం త వాసులు అందరికి అది ఒక వరంగా మారుతుంది. ఎంతో మంది పేద ప్రజలు కిడ్నీ వ్యాధి భారినపడి సమయానికి చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడే అభాగ్యులు ఎందరో ఉన్నారు. నేటితో ఆ సమస్య తీరనున్నదని ఈ ప్రాంత వాసులు సంతోషపడుతున్నారు. జిల్లాలోని అతి పెద్ద నియోజకవర్గం ఉదయగిరి సీతారాంపురం నుండి జలదంకి వరకు 8 మండలాలతో సుమారు వంద కిలోమీటర్ల వైశాల్యం కలిగి ఉంది. ఈ మండలాల ప్రజానీకం నిత్యం వ్యవసాయ పనులు లేక కూలి పనులు చేసుకుని జీవనాన్ని గడిపే పరి స్థితులు ఉన్నాయి. అలాంటి వారు వ్యయప్రయాసలకు ఓర్చి దూర ప్రాంతమైన నెల్లూరు ఆత్మకూర్ తదితర వైద్యశాలలకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవడం కష్టతరంగా మారింది. ఈ కేంద్రం ప్రారంభించిన తర్వాత ఎంతో మందికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కిశోరి వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం



**వింజమూరు, మే2 ,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం బాలికల బంగారు భవిష్యత్తు కోసం ప్రతిష్ఠాత్మకంగా ఏ ర్పాటు చేసిన కిశోరి వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమం శుక్ర వారం ప్రా రంభించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చాకలకొండ సెక్టార్ నందలి కాటేపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ షేక్‌షకీల ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహింపబడుతుందని తెలిపారు. మొదటి రోజున పరిచయ కార్యక్రమాలు పాటించాల్సిన నియమాలు లక్ష్యాలు నిర్ధారించుకోవడంలో ప్రతి మంగళ, శుక్రవారాలలో కిశోర బాలికలకు బాలికల సాధికారిక దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కిశోరి వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమంతో పాటు గ్రామ స్థాయి చైల్డ్ వెల్ఫేర్, ప్రొడక్షన్ కమిటీని నియమించడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడడం బాలల హక్కులను పరిరక్షించడం ఈ కమిటీ బాధ్యతలు అని తెలిపారు. ప్రతి నెల మొదటి మూడవ శుక్రవారం సమావేశాలు విధిగా నిర్వహించాలన్నారు. ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా గ్రామ సర్పంచ్ కన్వీనర్‌గా మహిళా పోలీసు వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కిశోర వికాసం బాలల సంరక్షణపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జీవీ రమణమ్మ, కిశోర బాలికలు ఉన్నారు.

## బాలికల భవితకు కిషోరి వికాసం పునాది : సీడీపీఓ



**వింజమూరు, మే 2, ప్రభాతవార్త** బాలికల భవితకు కిషోరి వికాసం పునాది లాంటిదని వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి సీహెచ్ పద్మజ కుమారి పేర్కొన్నారు. బాలికల బంగారు భవిష్యత్తుకు కిషోరి వికాసం అనే కార్యక్రమం బంగారు మయంగా ఉంటుంది. ఎన్నో కలలతో మనసులో మరిన్ని సందేహాలతో ఎదుగుతున్న బాలికలు 12 నుండి 18 ఏళ్ల వయసు కలిగిన పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదు లాంటివారు వారిలో శారీరక మానసిక మార్పులతో కూడిన ఈ దేశ వారిని అనేక ఒత్తిళ్లకు గురి చేస్తుంది. సరైన దిశలో వారికి మార్గదర్శనం లభించకపోతే తప్పుడు మార్గాలకు వెళ్లే అవకాశం ఉంది. సాంకేతిక యుగంలోనూ ఒత్తిళ్ల స్మార్ట్ ఫోన్ సోషల్ మీడియా ఆన్‌లైన్ గేమ్స్ వల్ల పిల్లలు వాస్తవ జీవితం నుంచి దూరం అవుతున్నారు. దాని ఫలితంగా ఒంటరితనంతో పాటు డిప్రెషన్ ఆత్మహత్య అనే భావనలు వారిలో పెరుగుతున్నాయి. ఆహార అలవాట్లు మారడం జంక్ ఫుడ్ తినడం వల్ల పోషకాహార లోపాలు పెరుగుతున్నాయి. హిమోగ్లోబిన్ తక్కువ కావడం వల్ల రక్తహీనత పెరిగి బరువు తగ్గడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయి.

**బాలికలే ఎక్కువ మోసపోతున్నారు:** ఇటీవల బాలికలే ఎక్కువ మోసాలకు గురి అవుతున్నారు. ముఖ్యంగా ప్రేమ పేరుతో కొందరు వారిని వంచనకు గురి చేస్తున్నారు. రాజీ పేరుతో బాల్య వివాహం జరిపిస్తున్నారు. బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కిశోరి వికాసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది.

**బృందాల వారీగా విభజన:** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 254 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. శుక్రవారం నుంచి జూన్ 10వ తేదీ వరకు గ్రామ వార్డు సచివాలయం పరిధిలో 12 నుండి 18 ఏళ్లలోపు ఉన్న బాలికలను అలాగే బడి మానేసిన పిల్లలను గుర్తిస్తారు. వారిని పది నుంచి 20 మంది ఉండేలా బృందాలుగా విభజిస్తారు. ప్రణాళికలో నిర్దేశించిన విధంగా ఈ గ్రూపులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ బాధ్యతలను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి అప్పగించారు. మహిళా పోలీసు కన్వీనర్‌గా డబ్ల్యూసీడీగా అంగన్‌వాడీ టీచర్ వైద్యంలో ఎంపీహెచ్‌ఓ, ఏఎన్ఎంలు కీలకంగా ఉంటారు. సభ్యులుగా గ్రామ, వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శి వీఆర్వో, డీఆర్‌డీఏ మెప్మా విద్యా పోలీసు ఇంటర్ బోర్డు ఎస్ఎస్పీ స్కిల్ డవలప్‌మెంట్ శాఖ సిబ్బంది వ్యవహరిస్తారు.

**వికాసం కార్యక్రమం వివరాలు:** 2వ తేదీ శుక్రవారం బాలికల సమిష్టి పరిచయం మే 6వ తేదీన రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ లైంగిక విద్య 9న బాల్య వివాహం పునరుత్పత్తి ఆరోగ్యం మే 13వ తేదీన బాలల హక్కులు రక్షణ ఫోక్సో చట్టం 16వ తేదీన కౌమర దశలో ఐరన్ లోపం రక్తహీనత 20వ తేదీన లింగ అసమానతలు 23న విద్యా కెరియర్ మార్గదర్శకత్వం నైపుణ్యాల ప్రాముఖ్యం జూన్ 2వ తేదీ సైబర్ మోసాలు ఆన్‌లైన్ భద్రత సమస్యలు జూన్ 3ఆర్థిక నిర్వహణ కౌమర బాలికల నాయకత్వం సాధికారిత 6వ తేదీ శారీరక వ్యాయామం క్రీడలు ఆటలు ప్రాముఖ్యం పదిన బాల్య వివాహంతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. వేసవి సెలవులను వినియోగించుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

**బాలికలకు అవగాహన కల్పిస్తాం:** కిషోర వికాసం కార్యక్రమంలో బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నాం 12 అంశాలపై 12 రోజుల్లో అవగాహన కల్పించి వారు ఆయా అంశాల్లో సమర్థంగా ఉండేలా చేస్తామని సీడీపీఓ పద్మజాకుమారి తెలియజేశారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



**కోవూరు, మే 2 ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన గ్రామాల్లో ఈ వేసవిలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా బోర్ మెకానిక్‌లు, మండల రిసోర్స్ పర్సన్‌లు, సంబంధిత మండలాల ఏఈలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ అన్నారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయంలో శుక్రవారం కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఏఈలు, బోరు మెకానిక్‌లు, రిసోర్స్ పర్సన్‌లతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలో అయినా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. క్రమం తప్పకుండా రక్షిత నీటి పథకాలకు క్లోరినేషన్ చేయించడం, వాటర్ పైప్‌లకు లీకేజీలు ఉంటే వాటికి మరమ్మతులు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా ఈ వేసవిలో మంచినీరు కలుషితం కారణంగా అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడా కూడా మంచినీటి పైప్‌లైన్లు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఈ వేసవికి సంబంధించిన మంచినీటి సమస్యలపై సమీక్షించారు. ఐదు మండలాల ఏఈలు చైతన్య, జగదీష్, కార్తీక్, హరికృష్ణ, ఐదు మండలాలకు సంబంధించిన బోర్ మెకానిక్‌లు, రిసోర్స్ పర్సన్‌లు ఉన్నారు.

## కొనసాగుతున్న ఆక్రమణ తొలగింపు



కోవూరు, మే 2 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు సెంటర్ ప్రాంతంలో శుక్రవారం సైతం ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. ఎక్కువ మంది ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కొట్లు కట్టడం చేపట్టారు. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం దీంతో పాటు ఈ ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఎట్టకేలకు ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ చంద్రశేఖర్ పర్యవేక్షణలో కొనసాగుతూనే ఉంది. కొంత మంది ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని కొట్లు నిర్మించుకున్న వారు సొంతంగా వాటిని తొలగించే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. పలు ప్రాంతాల్లో ఏఈ పర్యవేక్షణలో జేసీబీ ద్వారా కొనసాగుతుంది.

## ప్రతి గర్భవతి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భవతి అయిన వెంటనే ఆమె యొక్క పూర్తి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పక నమోదు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వరి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డను కూడా రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా వారికి ఇవ్వాల్సిన వ్యాక్సి నేషన్‌ను క్రమం తప్పకుండా సక్రమంగా చేపట్టాలన్నారు. వ్యాక్సినేషన్ సైతం ఆన్‌లైన్‌లో చేయడం వలన ప్రతి బిడ్డకు వ్యాక్సినేషన్ సకాలంలో అందేందుకు పూర్తిస్థాయిలో అవసరం ఉంటుందన్నారు. ఈ వ్యాక్సి నేషన్ ప్రక్రియ పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఈ సందర్భంగా ఆమె ఏఎన్‌ఎంలకు సూచించారు. మాతా శిశు సంరక్షణపై ప్రతి ఏఎన్‌ఎం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా క్రమం తప్పకుండా నిర్దేశించిన వేళల్లో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, కోఆర్డినేటర్ డానియల్ పలు సూచనలు చేశారు. పీహెచ్‌ఎన్ కృష్ణమ్మ, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

## సాంకేతిక సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** జాతీయ సాంకేతిక సదస్సులు, సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లు ఇంజనీరిర్ విద్యలో అంతర్భాగమని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తమ కళాశాల అన్ని చర్యలు తీసుకుంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎస్‌అండ్ హెచ్ విభాగం ఆధ్వర్యంలో సృజన 2కె25 జాతీయ సాంకేతిక సదస్సు నిర్వ హించారు. మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థు లు సాంప్రదాయకమైన అధ్యయన విధానాన్ని విడిచిపెట్టి సెల్ఫ్ లెర్నింగ్ పద్ధతులను అనుసరించాలన్నారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలపై దృష్టి సారించినప్పుడే ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. తమ కళాశాల గ్రంథాలయంలో డిజిటల్ సౌకర్యంతో పాటు అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌ను సిద్ధాంత గ్రంథాలను, సాంకేతిక పరిశోధన పత్రాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమ కన్వీనర్ , కళాశాల ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ ఈ సృజన 2కె25 సదస్సును గణితశాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రాల్లో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ విద్య పట్ల విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించేందుకే ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సైన్స్ సబ్జెక్టుల్లో ప్రాథమిక సిద్ధాంతాలపై సూత్రాలపై గట్టి పట్టు సాధించాన్నారు. తద్వారా సమాజానికి ప్రయోజనకరమైన ప్రాజెక్టులు ఆవిష్కరణ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ జాతీయ సాంకేతిక సదస్సు పురస్కరించుకుని పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ ఫీడ్, పేపర్ ప్రజెంటేషన్ సాంకేతిక అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 50కి పైగా సాంకేతిక పత్రాలను వివిధ రాష్ట్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సమర్పించారని డాక్టర్ పీఎం కిషోర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ విభాగం డైరెక్టర్ వై. దినకర్, ఏడీఎస్ విభాగాధిపతి డాక్టర్ పి. బాబు, ఏఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, విభాగాధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

## అమరావతి సదస్సుకు కోవూరు నుంచి బస్సులు



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** అమరావతి రాజధానిలో శుక్రవారం జరిగిన ప్రధాన మంత్రి మోడీ సదస్సుకు కోవూరు మండలం నుంచి రెండు బస్సులు బయలుదేరాయి. ఈ బస్సుల్లో బయలుదేరిన మహిళలకు పెన్నా డెల్టాఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగో పాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డిలు వీడ్కోలు పలికారు. ఈ బస్సుల్లో వారికి కావాల్సిన అల్పాహారం, భోజనం, మంచినీరు, ఇతర సదుపాయాలను కోవూ రు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. వెలుగు ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## కిశోర బాలికలకు మరింత అవగాహన అవసరం



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయంలో శుక్రవారం కిశోరి వికాసంపై కిశోర బాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న కిశోర బాలికలు ఎటువంటి ఆకర్షణలకు సెల్‌ఫోన్ మాయలో పడవద్దన్నారు. ప్రధానంగా ఈ సమయంలోనే బాలికలు అనేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీటితో పాటు ఈ సమయంలో ఆరోగ్య పరిరక్షణపై తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలు తమ జీవితంలో , సమాజంలో ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్ వలన అనేక మంది యువత వాస్తవ జీవితానికి దూరమవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో బాలికలే లక్ష్యంగా మోసాలు చేయడం ఎక్కువయ్యాయన్నారు. ప్రేమ పేరుతో కొందరు వారిని వంచనకు గురి చేస్తున్నారని, ఇటువంటి వారి పట్ల కిశోర బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 30 రోజుల పాటు ఈ కిశోరి వికాసం కార్యక్రమాలు జరుగుతాయని, ఈ సదస్సులకు కిశోర బాలికలు హాజరై సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన చేసుకోవాలన్నారు. కిశోర బాలికలు ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, సూపర్‌వైజర్ ప్రమీల, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తదితరులు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## గట్టుపల్లిలో కిషోరవికాస సమ్మర్‌క్యాంప్



**జలదంకి,మే2,ప్రభాతవార్త** ఃజలదంకి మండలం గట్టుపల్లి ప్రధానగ్రామ అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం కిషోరవికాసం వేసవి శిబిరాన్ని ప్రారంభించారు.గట్టుపల్లి సెక్టార్ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ కే రాజేశ్వరి పాల్గొని కిషోర బాలికలకు అవసరమైన సంఘాలు ,కార్యక్రమ ఉద్దేశ్యాన్ని గూర్చి సోదాహరణంగ వివరించారు.ప్రతి గ్రామంలో బాలికలు సంఘాలను ఏర్పాటుచేసుకొని వారిని వేదిస్తున్నసమస్యలను చర్చించి అవగాహన పెంచుకోవడంతోపాటు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం తగుచర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ఆత్మరక్షణ,శిభిరాలు,డిజిటల్ భద్రతసైబర్ నేరాలపై అవగాహన కలిగివుండాలని అన్నారు.ఆడపిల్లల సమగ్రామభి వృద్ధికోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలగూర్చి వివరించారు.కిషోర వికా సం వేసవి శిబిరాన్ని యువతులు ఉపయోగిం చుకోవాలని పిలుపినిచ్చారు.ఈకార్యక్రమంలో ఎస్‌సి అంగన్ వాడి కేంద్ర నిర్వాహకురాలు డి సునీత కుమారి,ఎంఎస్‌కె సువర్ణలోకేష్,ఎఎన్ఎం మహరి,పిహెచ్ఎన్ వెంకటే శ్వర్లు,కిషోరబాలికలు పాల్గొన్నారు.

## కరటంపాడులో కిశోరబాలికా వికాసం : శిక్షణ



**ఆత్మకూరు, మే 2, ప్రభాతవార్త:** మండ లం లోని కరటంపాడు మెయిన్ అంగన్‌వాడీ కేం ద్రంలో శుక్రవారం కిశోర బాలికా వికాసం -శిక్షణా కార్యక్రమాన్ని సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.కె. నారాయణమ్మ పర్యవేక్షణలో కార్య కర్త సామ్రాజ్యం ఆధ్వర్యంలో నిర్వ హిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత హాజరయ్యారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ కి శోర బాలికా వికాసం - వేసవి శిక్షణా కార్యక్రమాలను మే 2నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహి స్తామని, ఈ కార్యక్రమంలో కిశోరబాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వం కిషో రవికాసం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని విద్య, ఆహారం,పోటీతత్వం, నైపుణ్యం, వ్యక్తి పరిశుభ్రత , బాల్యవివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు,కౌమారదశలో రక్తహీనత బారినప డకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు, లింగవివక్షత అసమానతలు, సైబర్‌నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పి స్తామన్నారు.అందులో భాగంగా మొదటి రోజు కిశోరబాలికల పరిచయకార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మల, సురేఖ, నిస్సీ, బీబీజాన్, అనసూయ, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## హోమియోలో మొండి జబ్బులు సైతం నయం చేసే మందులు



**కోవూరు మే 2 ప్రభాతవార్త** : హోమియో వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకో వాలని ఇనమడుగు హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేకంగా హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పలు రకాల రోగాలు ప్రజలకు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గుతో పాటు జ్వరాలు కూడా సోకే అవకాశం ఉందన్నారు. జ్వరాల కారణంగా కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఈ సీజన్‌లో దగ్గు, ఆయాసం ఉన్నవారు తప్పనిసరిగా హోమియోలో మంచి రోగనిరోధక శక్తిని పెంచే మందులు ఉన్నాయని, వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.హోమియోలో మొండి జబ్బులు సైతం నయం చేసే మందులు ఎన్నో ఉన్నాయన్నారు. హోమియోలో అన్ని వ్యాధులు నయం చేసే మంచి మందులు కూడా ఉన్నాయని వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, ఉన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### - లారీ ఢీకొని మోటార్ సైకిలిస్ట్ మృతి



**కోవూరు, మే 2 ప్రభాతవార్త** : కోవూరులోని జాతీయ రహదారి సాయిబాబా గుడి సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నెల్లూరు నుంచి కావలి వైపు వెళ్తున్న ఓ లారీ అదే మార్గంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న కాకుమూడి వెంకటరమణయ్యను వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రగాయాల పాలైన రమణయ్య అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కోవూరు హెడ్ కానిస్టేబుల్ రషీద్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంకటరమణయ్య బోర్లు వేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నెల్లూరుకు వెళ్లి తిరిగి మానేగుంటపాడుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొడవలూరు మండలం మానేగుంటపాడు గ్రామం, దళితవాడకు చెందిన కాకుమూడి వెంకటరమణయ్య బోరు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అక్కడికక్కడే లారీని వదిలేసి పరారీ అయ్యాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం టిఫిన్ చేసి ఇంటి నుంచి బయలుదేరిన భర్త కాసేపటికే మృతి చెందడం పట్ల ఆ కుటుంబంలో తీరని విషాదం చోటు చేసుకుంది. ఆస్పత్రి వద్ద వారు పెట్టే రోధనలు చుట్టుపక్కల వారిని కలిచివేశాయి.

## చలివేంద్రంను ప్రారంభించిన ఆకుల రమణయ్య



**కావలిరూరల్, మే2 ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో కావలి కచ్చేరిమిట్ట రోడ్డునందు శుక్రవారం చల్లని మంచినీటి చలి వేంద్రంను కావలి పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రారంభించడం జరిగింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి దాహార్తిని తీర్చుకొనుటకు ప్రజలకు ఇలాంటి చలివేంద్రాలు ఎం తో అవసరమని తెలియచేశారు. దప్పికకాకపోయినా తరచుగా మంచినీటిని తీసుకుంటూ డీహైడ్రేషన్ బారిన పడకుండా ప్రజలు ఉండాలని కోరారు. గత 3 సంవత్సరాలుగా పెన్షనర్స్ సంఘం వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పా టుచేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు పూడిటాకు రవికుఆమార్, కార్యదర్శి జలజ నాభయ్య, ట్రెజరర్ యేవూరు వెంకయ్య, కార్యవర్గ సభ్యులు కృష్ణారావు, గూడాల శ్రీనివాసరావు, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి,పాల్గొన్నారు.

## పలు గిరిజన ప్రాంతాలలోని నిరుపేదలకు అన్నదానం



**కావలిరూరల్, మే 2 ప్రభాతవార్త** కావలి పట్టణం కచ్చేరిమిట్ట నివాసులు కీర్తిశేషులు శిఖరం శ్రీనివాసవరప్ర సాదరావు 4వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి శిఖరం సుజాత,వారి కుమారులు సం యుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర ద్వారా కావలి పట్టణ పరిసరప్రాంతాలైనశివరామయ్య సుబ్బ య్య గిరిజనకాలనీ, చెరువుకట్ట గిరిజన కాలనీ, బుడమగుంట గిరిజకాలనీల్లోని నిరుపేదలకు శుక్రవారం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడారు. కీర్తిశేషులు శిఖరం శ్రీనివాసవరప్రసాదరావు వర్ధంతి సందర్భంగా సంయుక్తసేవాసంస్థ ద్వారా 150 మందికి పైగా నిరుపేదలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. గత 4 సంవత్సరాలుగా తమ యొక్క సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారని తెలియచేశారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలు శిఖరం సుజాతకు,వారి కుమారులకు ధన్యవాదాలు తెలియచేశారు. కీర్తిశేషులు శిఖరం శ్రీనివాసవరప్రసాదరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలియచేశారు.

## ప్రజా వేదికలో సమస్యల పట్ల చర్యలు తీసుకుంటాం : తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, మే 2, ప్రభాతవార్త :** సోమవారం జరుగుతున్న ప్రజా వేదిక పరిష్కారం కార్యక్రమంలో మండల ప్రజలు వారి సమస్యలను తెలియజేయాలని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. గ్రామాలలో రేషన్ కార్డులు, రైతులు అడంగల్, పలు సమస్యలపై స్వచ్ఛందంగా తెలియజేయాలి తద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## ముదివర్తిలో కిషోర్ వికాసం



**విడవలూరు, మే 2 ప్రభాతవార్త** : మండలం ముదివర్తి గ్రామంలో కిషోర్ వికాస కార్యక్రమం అంగ నవాడి కార్యకర్తలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కిశోర బా లికలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కార్యకర్తలు శారద, సుశీలమ్మ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కుమారుడు మృతి బాధాకరం

**విడవలూరు, మే 2, ప్రభాతవార్త:** ఈ రోజు నీటి కాలువలో జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కుమారుడు మృతి చెందాడు. వారి కుటుంబానికి దేవుడు ఆశీస్సులు ఉండాలని స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి తెలియజేశారు. అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి కుటుంబానికి సానుభూతి పలికారు.

## అసిస్టెంట్ సర్వేయర్, ఎలక్ట్రీషియన్ కోర్సులకు ఉచిత శిక్షణ

**కావలిరూరల్, మే2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఓల్డ్ ఆర్‌అండ్‌బి కార్యాలయం బిల్డింగ్‌వద్దగల ఎన్‌ఎసి ట్రైనింగ్ సెంటర్‌నందు అసిస్టెంట్ సర్వేయర్, ఎలక్ట్రీషియన్ కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ అబ్దుల్ ఖయ్యూం శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ శిక్షణ పూర్తిచేసుకున్నావారికి ప్రభుత్వ గుర్తింపుగల సర్టిఫికెట్‌తోపాటు ఉద్యోగ అవకాశములు కల్పించడం జరుగుతుందని తెలియచేశారు. ఆసక్తిగలవారు 9182031895 నెంబరును సంప్రదించాలని కోరారు.

## జీవన్ చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మేకపాటి



**సంగం మే 2 ప్రభాతవార్త** సంగం మండలం సిద్ధీపురం గ్రామానికి చెందిన మెడికల్ విద్యార్థి జీవన్ చంద్రారెడ్డి ఇటీవల పోతిరెడ్డిపాళెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సిద్ధీపురం వచ్చి జీవన్ చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంగం వైసిపి నాయకులు కంతాబత్తిన రఘునాదరెడ్డి సోదరుడు శశిదర్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 2, ప్రభాతవార్త** షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన నెల్లూరు కోటమిట్ట 42 డివిజన్ కు చెందిన సర్తాజ్ కుటుంబానికి వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో బాధిత కుటుంబానికి..నగదును అందజేశారు. బాధిత కుటుంబానికి మరి కొంత నగదును అందజేసేందుకు ముందుకు వచ్చిన 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లాని కూడా చంద్ర శేఖర్ రెడ్డి అభినందించారు. సర్తాజ్ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. నెల్లూరు సిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఈ రోజు సర్తాజ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన సర్తాజ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, వైసిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, 42 వ డివిజన్ నాయకులు అబ్దుల్ మస్తాన్, అలీం, జహీద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి మరింత కృషి చేద్దాం : మేకపాటి



**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి జనాదరణ ఏమాత్రం తగ్గలేదని నూతనంగా పార్టీ మండల కమిటీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి మండల పార్టీ కమిటీలను ప్రకటించడంతో పార్టీ పదవులు పొందిన నాయకులు ఆత్మకూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసి ఘనంగా సత్కరించి తమకు పార్టీ తరపున పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.పార్టీలో మంచి అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని, వైసిపి ప్రతి గ్రామంలో పటిష్టం చేస్తామన్నారు. పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. వైసిపిజిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ ప్రధాన కార్యదర్శి అల్లారెడ్డి ఆనందరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డిలను సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మాజీఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పార్టీ కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలన్నారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సహకారాలైనా అందిస్తామని , పార్టీకి ప్రతి ఒక్కరి అండదండలు ఉండాలని కోరారు.

## నేడే మాజీ ఎమ్మెల్యే మేకపాటి పర్యటన



**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో శనివారం ఉదయం 9గంటలకు సోమవరపు భాస్కర్‌రెడ్డి చిన్నాన్న సోమవరపు సుబ్బారెడ్డి మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, 9.30గంటలకు మండలంలోని పాతజంగాలపల్లి వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి సోదరుడు గడ్డం విజయభాస్కర్‌రెడ్డి ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పారమర్శిస్తారన్నారు. 10గంటలకు మర్రిపాడు మండలంలోని డిసిపల్లిలో పొగాకు వేలం కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడతారని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## సీనియర్ సివిల్ జడ్జి గీతావాణిని కలిసిన మాలకొండారెడ్డి



**కావలిరూరల్, మే2 ప్రభాతవార్త** కావలి సబ్‌కోర్టుకు సీనియర్ సివిల్‌జడ్జిగా వచ్చిన లోక్ అదాలత్ ఛైర్మన్ ఎ.గీతావాణిని కావలి లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, లీగల్‌సెల్ మెంబర్, న్యాయవాది ఐ.సాయిప్రసాద్‌లు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందచేసి అభి నందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కావలికి లోక్‌అదాలత్ ఛైర్మన్, సీనియర్ సివిల్‌జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్వరన్యాయం కొరకు మెరుగైన న్యాయసేవలు అందించాలని ఆమెను కోరారు.

## కొండబిట్రగుంట దేవస్థానం ప్రాకరనిర్మాణం పనులు వేగవంతం



**బిట్రగుంట మే 2 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం చుట్టు నిర్మించే ప్రహరీ నిర్మాణం పనులు వేగవంతం చేసేందుకు అడుగులు ముందుకు పడుతున్నాయి. ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి భూమి పూజ చేసిన సంగతి విదితమే. కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆదేశాలమేరకు శుక్రవారం రెవిన్యూ సర్వే బృందం పనులను ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమం లో కావలి డివిజనల్ సర్వే ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఒంగోలు సర్వేఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మహా ప్రాకారానికి హద్దులు ఏర్పాటు చేశారు. ఇంకా వీరి వెంట ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, విశ్రాంత ఇంజనీర్ గోపీకృష్ణ, పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన వీబీఆర్



**నెల్లూరు, మే 2, ప్రభాతవార్త-వైద్యం** : ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పేదల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రంతో పాటు మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక కుక్కలగుంట మహాలక్ష్మీ గుడి వద్ద స్థానిక టీడీపీ యూత్ క్లస్టర్ దువ్వూరు సుభాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ను విజయభాస్కర్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీబీఆర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. అందుకు అనుగుణంగా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని నిరుపేదల కోసం ఇటువంటి మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని వీబీఆర్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్ భర్త ఇంతియాజ్, 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ, పొట్లూరి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్కాట్ కుమార్, దండపాటి సురేష్ యూత్ నాయకులు ఎస్‌టీం సభ్యులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ అద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**నెల్లూరు కలెక్టరేట్, మే 2, ప్రభాతవార్త :** నందం భాను మహేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆంధ్ర ప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పబ్లిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్ అధ్వర్యంలో సుమారు 100 మంది ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్‌ఓతో ర్యాలీ నిర్వహించారు. డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ వద్ద నుండి, సంతపేట సెంటర్ మీదుగా, కనకమహాల్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, వి ఆర్ సి సెంటర్ మీదుగా, నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా విచ్చేసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం, కలెక్టర్ కార్యాలయంలో, డీ ఆర్ ఓ ఉదయ భాస్కర్ రావుకి వినతిపత్రం సమర్పించారు.

## ఉదయగిరి అటవి ప్రాంతంలో వన్యమృగాలకు నీటి తోట్టెలు ఏర్పాటు

**ఉదయగిరి, మే2, ప్రభాతవార్త :** అటవీ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో వేసవి కాలం దృష్ట్యా వన్య మృగాల నీటి కోసం అలమటించకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రేజర్ అధికారి బీఎస్ కుమార్ రాజా తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఇప్పటికే వన్య మృగాలు సంచరించే పరిసర ప్రాంతాల్లో నీటి కుంటలు, ప్రధానంగా నీరు నిలబడే ప్రాంతాల్లో చెక్ డ్యాం నిర్మాణాలు, సాసర్ గుంటలు చేపట్టామన్నారు. మరికొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## దాచూరికి ఉపాధ్యాయుల ఘన నివాళి



**ఉదయగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ ఉద్యమ కెరటం దాచూరి రామిరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఉదయగిరిలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో ఉపాధ్యాయులు శుక్రవారం నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పలువురు వక్తలు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి చిరస్మరణీయులని ఉపాధ్యాయులకు మాస్టర్ స్కేల్స్ సాధించడంలో కానీ కుటుంబ సంక్షేమ పథకం రూపకల్పనలో గాని ముందు ఉన్నారని జాతీయ స్థాయిలో ఎస్టీఎఫ్ఐ నిర్మాణంలో కానీ, శాసనమండలి సభ్యులుగా ఉపాధ్యాయులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షులు హనీఫ్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, షేక్ గాజుల మున్నా, షేక్ ఖాదర్ భాషా, గాజులపల్లి సుబ్బారెడ్డి, నల్లబోతుల రామకృష్ణ, మీనిగ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ



**ఉలవపాడు, మే 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల(బాలికల) పాఠశాల కరేడు ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ జరగనున్నాయని ప్రిన్సిపాల్ ఎన్.వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం గురుకుల పాఠశాలలో ఆయన మాట్లాడుతూ మే 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు 2025-26 విద్యా సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం ఖాళీలు 192 ఉన్నాయని, అందులో 3వ తరగతికి 40 సీట్లు ఉండగా, ఎస్టీ 32, ఎస్సీ 5, బీసీ 2, ఓసీ 1 ఈ కేటగిరిలలో ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. మిగిలిన 152సీట్లలో 4వ తరగతి ఎస్టీ -38 సీట్లు, 5వ తరగతి ఎస్టీ 33 , 6 వ తరగతికి ఎస్టీ 32, 7వ తరగతికి ఎస్టీ 13 సట్లు, 8వ తరగతికి ఎస్టీ 17 సీట్లు, 9వ తరగతికి ఎస్టీ 19 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ గురుకుల పాఠశాలలో చేరాలనుకున్న వారు ఆదాయం సంవత్సరానికి లక్ష రూపాయలకు మించరాదని, 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో అర్హత కలిగిన ఎస్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తులను పంపవలెనని తెలియజేశారు. మరిన్ని వివరాలకు కరేడు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బృందాన్ని సంప్రదించాలని కోరారు. గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణః ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కరేడు ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ జరగనున్నాయని ప్రిన్సిపాల్ ఎన్.వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం గురుకుల పాఠశాలలో ఆయన మాట్లాడుతూ మే నెల 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 2025-26 విద్యా సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. మొత్తం ఖాళీలు 150 ఉన్నాయని, అందులో 3వ తరగతికి 40 సీట్లు ఉండగా ఎస్టీ 32, ఎస్సీ 5, బీసీ 2, ఓసీ 1 ఈ కేటగిరిలలో ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. మిగిలిన 110 సీట్లలో 4వ తరగతి ఎస్టీ 35సీట్లు, 5వ తరగతికి ఎస్టీ 30 సీట్లు, 6వ తరగతికి ఎస్టీ 24సీట్లు, 7వ తరగతికి ఎస్టీ 5 సీట్లు, 8వ తరగతికి ఎస్టీ 5 సీట్లు, 9వ తరగతికి ఎస్టీ 11 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ గురుకుల పాఠశాలలో చేరాలనుకున్న వారు ఆదాయం సంవత్సరానికి లక్ష రూపాయలకు మించరాదని, 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో అర్హత కలిగిన ఎస్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తులను పంపాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు కరేడు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బృందాన్ని సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా కిశోరీ బాలికల వికాసం



**అనంతసాగరం,మే2,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కిశోరీ బాలికల వికాసం-2 లో భాగంగా శుక్రవారం ర్యాలీలు , సదస్సులు నిర్వహించారు. మంచాలపల్లి గ్రామంలో కిశోరబాలికల వికాసం-2 కార్యక్రమంలో అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం.పద్మావతి హాజరయ్యారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఇంటివద్ద ఉండే కిశోర బాలికలకు చదువుపైన, పొదుపు, వారి భవిష్యత్తులో ఎలాంటి చదువులు చదవాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. బాలికలు ఉన్నతస్థాయి చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద, ఎఎన్‌ఎం లక్ష్మి, ఎం.ఎస్.కె పూజిత, అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, అరుణ, విజయ, కిశోరబాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో కిశోరబాలికా వికాసం శిక్షణా కార్యక్రమం



**ఆత్మకూరు,మే2,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని బిసికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్త జి.సుప్రజ ఆధ్వర్యంలో కిశోరబాలికా వికాసం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ హాజర య్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో కిశోరబాలికలకు ఎదురయ్యే సమస్యల గురించి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. విద్య, నైపుణ్యం, పోటీతత్వం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మే 2నుండి జూన్ 10వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తారన్నారు. ఈసందర్భంగా మొదటిరోజు కిశోరబాలికలను ఒకరినొకరు పరిచయకార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌కె ఫర్జానా, ఆశావర్కర్లు లక్ష్మి, బి.లక్ష్మి, కిశోరబాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## చేనేత పొదుపు మహిళలతో సెర్ప్ సిఇఒ ముఖాముఖి



**బుచ్చి మే 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలం ఇస్కపాళెం గ్రామంలో ఏపిఎం శ్రీదర్ ఆద్వర్యంలో 17 పొదుపు సంఘాలలోని చేనేత పొదుపు మహిళలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ పాల్గొని పలు సూచనలు చేశారు. చేనేత కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను వారి యంత్రాల కొనుగోలు పనితీరుపై కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యాంకు లింకేజి 15 లక్షల రూపాయాలు మురియు శ్రీనిధి 5 లక్షల రూపాయాలు చెక్‌ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చేనేత కార్మికుల యొక్క అవసరాలు తెలుసుకొని వారికి శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం కల్పించి ఆర్థిక సహాయం చేస్తామని భరోసా కల్పించారు. ఒఎన్‌డిసి,ఆమేజన్,ఫ్లిప్ కార్డులో ఎక్కువ ఆన్‌లైన్ మార్కెటింగ్ కల్పించేవిధంగా చేస్తామని హామి ఇచ్చారు. చేనేత కార్మికులు తయారు చేసే చీరలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే విధంగా ఏడి హ్యాండ్లూమ్ వారికి సూచించినట్లు తెలిపారు. పొదుపు సంఘాల మహిళలు ఆర్థిక బలోపేతం అయ్యేందుకు అన్ని విధాల సహాయసహాకారాలు అందిస్తామని హామి ఇచ్చారు. అనంతరం డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి మాట్లాడుతు చేనేత పొదుపు మహిళలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంకు లింకేజి,శ్రీనిధి, సిఐఎఫ్, బుణాలు మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డైరక్టర్ మురళీకృష్ణా, ఏడి హ్యాండ్‌లూమ్ అధికారి, డిఎల్ డిపిఎం శ్రీనివాసులు, సిసిలు హరికృష్ణా,శ్యామ్‌సన్, విఓఎలు, మండల సమాఖ్య ఓబి మరియు పొదుపు మహిళలు పాల్గోన్నారు.

## విద్యార్దులకు వేసవిలో వినోదం



**బుచ్చి మే 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం శ్రీ గోపాల కృష్ణయ్య స్కూల్‌లో విద్యార్థులకు 15 రోజులు పాటు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని అందివ్వడం చాలా మందిదని విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ రామచంద్రరావు తెలిపారు.శుక్రవారం వేసవి శిక్షణా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏసి గదులలో ప్రారంభిండం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో వివిధ రకాల నైపుణ్యాలు ఉన్నాయని వాటిని వెలికి తీయడంలో ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులకు డ్రాయింగ్ ,కలరింగ్,చెస్,క్యారం బోర్డు, మ్యాడ్స్ పజిల్, జనరల్ నాలెడ్జి దేశ నాయకుల చిత్రపటాల పరిచయం మరియు ప్రతి రోజు ఒక తెలుగు పద్యాన్ని విద్యార్థులకు నేర్పిచండం వివిధ అంశాలపై శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వడం అభినందనీయమని ప్రశంసించారు. పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్‌ని ,ఉపాధ్యాయుల్ని అభినందించారు.

## అవసరమైతే ఇండియా కోసం చనిపోవడానికి సిద్ధం సినీ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్

**కావలి, మే 2 ప్రభాతవార్త :** ఇండియన్ ఫ్లాగ్‌లో మూడు రంగులు ఎలా ఉన్నాయో ఇండియాపై దాడిచేసేవారికి హిందూ, ముస్లిం, క్రిష్టియన్ ఏకమై ఎదుర్కొంటామని అవసరమైతే ఇండియాకోసం చనిపోవడానికైనా సిద్ధమేనని ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్ తెలిపారు. కావలి ఆనాలవారివీధిలో నివసిస్తున్న ఉగ్రవాదుల దాడుల్లో మృతిచెందిన మధుసూధన్ కుటుంబాన్ని జానీమాస్టర్ కలిశారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఎన్నికుట్రలు పన్నినా ఇండియాలో అందరం కలిసి ఉంటామని హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదులు ఇలాంటి దాడులకు పాల్పడడం దారుణమన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మధుసూధన్ కుటుంబసభ్యులను ఆదుకోవడం ఆ కుటుంబానికి ధైర్యాన్నిచ్చిందన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతిచెందిన 26 మంది కుటుంబాలను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. కొందరు కులాలు, ప్రాంతాలమధ్యకూడా చిచ్చుపెట్టాలని చూస్తున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. మేమందరం భారతీయులమని అవసరమైతే ఇండియా కోసం ప్రాణాలర్పించడానికైనా సిద్ధమేనన్నారు. కుటుంబసభ్యులకు జానీమాస్టర్ ధైర్యాన్నిచ్చారు.

## నాకు పెళ్ళి వద్దు నన్ను ఎలాగైనా చదివించండి మేయర్ మేడమ్

- నెల్లూరు బాల సదన్ ఉన్న గిరిజన బాలిక వేడుకోలు
- స్పందించిన గిరిజన ( యానాది) విద్యా చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పులి చెంచయ్య



**నెల్లూరు కార్పొరేషన్,మే 2 ప్రభాతవార్త:**గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ( బాలికలు) కోటలో 7 వ తరగతి పూర్తి చేసి 23 వ తేదీ వేసవి సెలవులకు ఇంటికి వెళ్ళిన నాగుల సునీత అనే గిరిజన బాలికకు తల్లిదండ్రులు కొట్టి బలవంతంగా పెళ్లి చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం ప్రచార మద్యామాలు ద్వారా తెలుసుకున్న గిరిజన (యానాది) విద్యా చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పులి చెంచయ్య ఈ విషయం నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి తెలియజేయడం జరిగింది. ఆమే విషయం తెలుసుకున్న వెంటనే ఆ గిరిజన బాలిక ఉంటున్న నెల్లూరు బాలసదన్ కు వెళ్లారు. ఆ అమ్మాయిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గిరిజన బాలిక మేయర్ తో నాకు పెళ్ళి వద్దని నేను బాగా చదువుకోవాలని మేయర్ వద్ద బోరున విలపించింది. ఆ అమ్మాయిని ఓదారుస్తూ నీ చదువు మేము అండగా ఉంటామని మీ తల్లిదండ్రులతో మాట్లాడి వేసవి సెలవులు అనంతరం నిన్ను మరల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో చేర్పించి చదివిస్తామని హామి ఇచ్చారు.కట్టుబట్టలతో అర్ధరాత్రి ఇంటి నుండి ఉపాధ్యాయుల సహాయం తో నెల్లూరు బాల సదన్ కు చేరిన విషయం తెలిసిందే . ఈ విషయం లో వెంటనే స్పందించిన ప్రిన్సిపాల్ రజనీ ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి మల్లికార్జున రెడ్డి గిరిజన (యానాది) విద్యా చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పులి చెంచయ్య, దాసరి పోలయ్య,వేటగిరి సుధాకర్ రావు,యాకసిరి లోక్ సాయి, కార్తిక్ అభినందనలు తెలిపారు. గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆ గిరిజన బాలిక కు రెండు జతల బట్టలు ,పండ్లు అలాగే తినుబండారాలు మేయర్ కొని ఇచ్చారు. ఆ గిరిజన బాలిక పరిస్థితిని తెలుసుకున్న వెంటనే స్పందించి గిరిజన బాలికను ఓదార్చి, తన చదువుకు వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చిన నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక నాయకులు పులి చెంచయ్య ధన్యవాదాలు తెలిపారు

## కన్యకాపరమేశ్వరి ఆలయ పునఃప్రతిష్ఠకు ఎమ్మెల్యేకి ఆహ్వానం ఆలయ కమిటి సభ్యులు



**కావలి, మే 2 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో వేంచేసిఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ పునః ప్రతిష్ఠా కుంబాభిషేక మహోత్సవంలో పాల్గొనాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని ఆలయ కమిటీ బాధ్యులు కలిసి ఆహ్వానించారు. పునఃప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వానపత్రికను అందచేశారు. ఎమ్మెల్యే దగుమాటిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ నెల 13వ తేదీనుంచి 18వ తేదీవరకు జరుగుతున్న అమ్మవారి పునఃప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని, శృంగేరీ పీఠాధిపతి ఆశీస్సులు పొందాలని ఆలయకమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే దగుమాటిని కోరారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, కందుకూరి గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ కందుకూరి వెంకటసత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలేటి నాగేశ్వరరావు, ట్రెజరర్ నల్లూరు రోశయ్య, బర్సార్ కందుకూరి బాబు, ఆలయ కమిటీబాధ్యులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, బచ్చు వీరాస్వామి, సివిసి సత్యం, గాదంశెట్టి మధు, పొత్తూరు సురేంద్ర, బొగ్గవరపు వెంకటసత్యనారాయణ, యేల్చూరి రవి, ఒరుగంటి సురేష్, పెండ్యాల వేమారావు, వేమూరి పెద్దిశెట్టి, వైశ్యనేతలు మట్టామల్లికార్జున్, కొండలు, రమణ, కిషోర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి వికాశం శిక్షణ కార్యక్రమం



**ఉదయగిరి, మే 2, ప్రభాతవార్త :** భవితకు భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సీడీపీఓ వి.సునీత తెలిపారు. శుక్రవారం ఉదయగిరిలోని స్త్రీ శక్తి భవన్లో కిశోరి వికాసంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, ఫోక్సో చట్టంపై అవగాహన, బాలల హక్కులు, న్యూట్రిషన్, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈ కే.వెంకట సుబ్బయ్య, ఎంపీడీఓ ఏవో పద్మజ పాల్గొన్నారు.